# హాట్ ఎయిర్ బెలూన్ రైడ్ 23 నుంచి

- బంజారాహిల్స్‌లో విజయవంతంగా ప్రయోగ పరుగు
- బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి కేటీఆర్



బంజారాహిల్స్ ముఫకంజా కళాశాల మైదానంలో హాట్ ఎయిర్ బెలూన్ వద్ద యువతుల సెల్ఫీ

మరిన్ని చిత్రాలు www.eenadu.netలో చూడండి.

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, యాక్ట్ ఫైబర్ నెట్ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 27 వరకు గచ్చిబౌలి స్టేడియంలో 'యాక్ట్ ఫైబర్‌నెట్ స్కై ఫెస్ట్'ను నిర్వహించనున్నారు. బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కన్‌లో బుధవారం జరిగిన ముందస్తు కార్యక్రమంలో మంత్రి కేటీఆర్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఐటీ శాఖ కార్యదర్శి జయేష్‌రంజన్, స్కై ఫెస్ట్ నిర్వాహక కార్యదర్శి జగదీష్ రామడుగు, స్పర్శ్ హోస్పైస్ ట్రస్టీ డాక్టర్ ఎం.సుబ్రమణ్యం, రోటరీ క్లబ్ ఆఫ్ బంజారాహిల్స్ అధ్యక్షుడు రాంమోహన్‌రావు కార్యక్రమ వివరాలతో కూడిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కేటీఆర్ మాట్లాడుతూ ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఇలాంటి కార్యక్రమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. నగరంలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ రైడ్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. నిర్వాహకులు జగదీష్ మాట్లాడుతూ అయిదు రోజులపాటు షాపింగ్, రాత్రిళ్ల ప్రదర్శనలు ఉంటాయన్నారు. 27న తెలంగాణ డేగా నిర్వహిస్తామని ఆ రోజు జానపద కళా ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఇలా వచ్చే ఆదాయాన్ని రోటరీ క్లబ్ ఆఫ్ బంజారాహిల్స్‌కు చెందిన స్పర్శ్ హోస్పైస్‌లోని క్యాన్సర్ బాధితులకు కేటాయిస్తామన్నారు. 24-26 వరకు స్కైఫుడ్ స్టైలిస్ట్, 23, 24, 27 తేదీల్లో స్కై టాలెంట్, 23 నుంచి 27 వరకు కార్నివాల్ కార్యక్రమాలుంటాయి. 24-27 వరకు తెలుగు, హిందీల్లో పేరొందిన చిత్రాలను ప్రదర్శిస్తారు. షాపింగ్, ఆహారం, హాట్ ఎయిర్ బెలూన్ రైడ్ ఉంటుంది. హాట్ ఎయిర్ బెలూన్ ప్రయోగ పరుగు(ట్రయల్‌రన్) బుధవారం రాత్రి బంజారాహిల్స్‌లోని ముఫకంజా కళాశాల మైదానంలో నిర్వహించారు.




మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్